సాక్షి
రంగారెడ్డి
శనివారం : 29 : ఏప్రిల్ : 2023



రైతులను ఆదుకోండి

గాలివాన బీభత్సానికి నష్టపోయిన పాలీహౌస్ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. 10లో▸



వెల్‌డన్

మహేశ్వరం: వచ్చే నెలలో అమెరికాలోని టెక్సాస్‌లో జరగనున్న నాసా కాన్ఫరెన్స్‌కు ఎంపికైన మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులను ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం నగరంలోని పార్క్ హయత్ హోటల్‌లో కలిసి అభినందించారు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

షాద్‌నగర్‌టౌన్: పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల సందర్భంగా ఈ నెల 30(ఆదివారం)న ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డీఎం ఉష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షాద్‌నగర్ డిపో నుంచి మహబూబ్‌నగర్ వెళ్లేందుకు ఉదయం 4 గంటలకు ప్రత్యేక బస్సులు ప్రారంభమవుతాయని తెలిపారు. అభ్యర్థులకు సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేక బస్సులను నడపడం జరుగుతోందన్నారు.



పచ్చల హారం!

- సచివాలయానికి ఎదురుగా సందర్శకులు వీక్షించేలా..
- ఆహ్లాదం ఉట్టిపడేవిధంగా సుందరీకరణ
- వేగంగా కొనసాగుతున్న పనులు...
- మ్యూజికల్ ఫౌంటెన్ తరలింపునకు ముమ్మర ఏర్పాట్లు



సాక్షి, సిటీబ్యూరో: విశాలమైన సాగర తీరాన ఆ మహాసౌధం ధవళ కాంతులను విరజిమ్ముతోంది. నాలుగు వందల ఏళ్లకు పైగా మహోన్నతమైన చరిత్ర కలిగిన హైదరాబాద్ కీర్తికిరీటంలో నూతన సచివాలయం ఒక అందమైన మణిహారంలా ఒదిగింది. ఆదివారం ప్రారంభం కానున్న సచివాలాయాన్ని వీక్షించేందుకు కొంతకాలంగా సందర్శకుల తాకిడి పెరిగింది. నగరవాసులకే కాకుండా దేశ, విదేశాలకు చెందిన సందర్శకులు సైతం తప్పనిసరిగా సందర్శించవలసిన జాబితాలో నెక్లెస్‌రోడ్డు, ట్యాంక్ బండ్ చేరాయి. ఒకవైపు తెలంగాణ అమరుల స్మారకం.. మరోవైపు సచివాలయం, కొద్ది రోజుల క్రితమే ఆవిష్కరించిన బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహంతో అంతర్జాతీయ హంగులను సంతరించుకున్న నెక్లెస్‌రోడ్డు మార్గాన్ని మరింత ఆహ్లాదభరితం చేసేందుకు చేపట్టిన సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సచివాలయం ప్రారంభోత్సవ సమయం ఆసన్నం కావడంతో దానికి ఎదురుగా పేవ్‌మెంట్ ఎత్తును పెంచి సందర్శకులు కూర్చొనేందుకు అనుకూలంగా ఆధునీకరించారు. సచివాలయానికి పచ్చల హారం అద్దినట్లు ఎదురుగా ఉన్న రోడ్డు పొడవునా నిలువెత్తు వృక్షరాజాలను నాటారు. సుమారు రూ.9 కోట్లతో హెచ్ఎండీఏ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ బ్యూటిఫికేషన్ పనులను కొనసాగిస్తోంది. మరోవైపు రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌కు ఎదురుగా చేపట్టిన ల్యాండ్‌స్కేప్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయి.

పీపుల్స్ ప్లాజాకు మ్యూజికల్ ఫౌంటెన్..

సచివాలయానికి సమీపంలో పెద్దఎత్తున వాహనాల రద్దీకి కారణంగా మారిన మ్యూజికల్ ఫౌంటెన్ తరలింపును కూడా వేగవంతం చేశారు. ఈ ఫౌంటెన్ వల్ల ఒకవైపు వాహనాలు నిలిచిపోవడంతో పాటు, మరోవైపు హుస్సేన్‌సాగర్‌లోని కలుషిత జలాలు రోడ్డుపైన పడడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం అలుముకుంది. తాజాగా సచివాలయం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ మార్గంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, తదితర ప్రముఖుల రాకపోకలు పెరగనున్నాయి. దీంతో వాహనాలు సాఫీగా సాగిపోయేందుకు వీలుగా ప్రస్తుతం లుంబినిపార్కు సమీపంలో ఉన్న మ్యూజికల్ ఫౌంటెయిన్‌ను పీపుల్స్‌ప్లాజా వైపు తరలిస్తున్నారు. త్వరలోనే ఈ తరలింపు ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు.

వ్యూ పాయింట్‌కు చేరువలో..

సాగర్ జలాశయాలపైన నడుస్తున్న అనుభూతిని కలిగించేవిధంగా సంజీవయ్య పార్కుకు సమీపంలో ఏర్పాటు చేస్తున్న వ్యూపాయింట్‌కు దగ్గర్లోనే ఇప్పుడు మ్యూజికల్ ఫౌంటెన్ కూడా చేరనుంది. పీపుల్స్‌ప్లాజా మార్గంలోనూ వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా దీని పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. సుమారు రూ.17.02 కోట్లతో దేశంలోనే అతి పెద్దదైన మ్యూజికల్ ఫౌంటెన్‌గా దీనిని ఫార్ములా–ఈ పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 10 మీటర్ల వెడల్పుతో, 90 మీటర్ల ఎత్తుతో, 180 మీటర్ల పొడవుతో ఎగిసిపడే నీటిధారలు ఎంతో అందంగా కనిపిస్తాయి. అలలపై మంచుతెరలు కమ్ముకున్నట్లుగా ఫౌంటెన్ ఉవ్వెత్తున చిమ్ముతూంటుంది.

న్యూస్‌రీల్

పాత మార్కెట్ వాల్యూ ప్రకారమే పన్నులు చెల్లించాలి

స్పష్టం చేసిన మంత్రి సబితా రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మీర్‌పేట: ఇక నుంచి పాత మార్కెట్ వాల్యూ ప్రకారమే ప్రజలు ఇంటి పన్నులు చెల్లించాలని విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి తెలిపారు. మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆమె అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో రెండుసార్లు మార్కెట్ వాల్యూ పెరగడం వల్లే ప్రజలపై అధికంగా పన్నుల భారం పడిందన్నారు. పాత మార్కెట్ వాల్యూ ప్రకారమే పన్నులు వసూలు చేయాలని తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం జరిగిందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా గతంలోమాదిరిగానే పన్నులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి కార్పొరేషన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్లతో చర్చించి ఆమోదించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, డీఈ గోపీనాథ్, ఫ్లోర్‌లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రజక మహాధర్నాను జయప్రదం చేయండి

అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్‌కుమార్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అనిల్‌కుమార్ తదితరులు

కడ్తాల్: రజకుల సమస్యలపై మే 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న రజక మహాధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రజక సంఘం నాయకులతో కలిసి ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. రజకులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజకబంధును ప్రకటించాలని, ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు ఆమె పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పార్కు స్థలాల్లో పాగా



పెద్దమంగళారం రెవెన్యూలోని ఓ వెంచర్‌లో పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఏర్పాటు చేస్తున్న ప్రీకాస్ట్ వాల్

పాత వెంచర్లలో దర్జాగా కబ్జా

- రియల్ వ్యాపారుల ఇష్టారాజ్యం
- ప్లాట్లుగా చేసి యథేచ్ఛగా విక్రయం
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

మొయినాబాద్: ఇరవై ఏళ్ల క్రితం వెంచర్లు వేసి వాటిలో వదిలిన పార్కు స్థలాలు ఇప్పుడు మాయమవుతున్నాయి. భూముల ధరలకు రెక్కలు రావడంతో పార్కు స్థలాలను సైతం అమ్మేస్తున్నారు. అప్పట్లో వెంచర్లు చేసిన రియల్ వ్యాపారులే కబ్జా చేసి యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. కాపాడాల్సిన పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో రూ.కోట్ల విలువ చేసే పార్కు స్థలాలు ప్లాట్లుగా మారిపోతున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు సైతం కబ్జాదారులకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

హైదరాబాద్ మహానగరానికి అతి చేరువలో ఉన్న మొయినాబాద్ మండలంలో రోజురోజుకూ భూముల ధరలు పెరుగుతుండడంతో రియల్ వ్యాపారులు పార్కు స్థలాలపై కన్నేశారు. పాత వెంచర్లలో ఉన్న పార్కు స్థలాలను కబ్జా చేసి విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారు.

మండలంలో 1990 నుంచి 2005 వరకు పెద్దపెద్ద వెంచర్లు చేశారు. హిమాయత్‌నగర్, చిలుకూరు, చిన్నమంగళారం, రెడ్డిపల్లి, పెద్దమంగళారం, సురంగల్, శ్రీరాంనగర్, కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, ఎనికేపల్లి, అజీజ్‌నగర్ తదితర గ్రామాల్లో అప్పట్లో రియల్ వ్యాపారులు వందల ఎకరాల్లో వెంచర్లు చేశారు. రోడ్లు, పార్కు స్థలాలు, క్లబ్ హౌస్‌ల కోసం వెంచర్లలో స్థలాలను కేటాయించారు.ఆ స్థలాలను వదిలేసి చేసిన ప్లాట్లను విక్రయించారు. ఇతరులకు విక్రయించిన ప్లాట్లు తప్ప రోడ్లు, పార్కు స్థలాలు, క్లబ్ హౌస్,ఆట స్థలాలకోసం వదిలేసిన భూమి మొత్తం రియల్ వ్యాపారుల పేరుతోనే రిజిస్ట్రేషన్ అయి ఉంది. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత వెంచర్ చేసిన వారికే కొత్త పట్టాదారు పాసుపుస్త కాలు వచ్చాయి.దీంతో పార్కు స్థలాలు, క్లబ్‌హౌస్‌లు, ఆట స్థలాలకు కేటాయించిన స్థలాలను తమ ఆధీనంలోకి తీసుకుని ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు.

- ఆరు నెలల క్రితం చిలుకూరు రెవెన్యూలోని పాత వెంచర్‌లో క్లబ్ హౌస్‌ను కూల్చేసి స్థలాన్ని అమ్మడానికి వెంచర్ యజమాని యత్నించగా వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసినవారు అడ్డుకున్నారు.
- తాజాగా పెద్దమంగళారం రెవెన్యూలోని ఓ పాత వెంచర్‌లో వెంచర్ చేసిన రియల్ వ్యాపారి పార్కు స్థలాన్ని కబ్జా చేస్తుండగా వెంచర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు.
- 25 ఏళ్ల క్రితం కనకమామిడి రెవెన్యూలో సుమారు వంద ఎకరాల్లో వెంచర్ చేసిన రియల్ వ్యాపారి కొంత కాలానికి మరణించాడు. ధరణి వచ్చాక అతని భార్య పేరుతో పట్టాదారు పాసుపుస్తకం రావడంతో వెంచర్‌లోని రెండు ఎకరాల పార్కు స్థలం, క్లబ్ హౌస్‌ను అతని కొడుకు ప్లాట్లుగా మార్చి విక్రయించాడు.
- కేతిరెడ్డిపల్లి రెవెన్యూలోని ఓ పాత వెంచర్‌లో ఏర్పాటు చేసిన క్లబ్ హౌస్, రెస్టారెంట్ స్థలాన్ని ఇటీవల వెంచర్ యజమాని ఇతరులకు విక్రయించాడు.
- చిలుకూరు రెవెన్యూలో 20 ఏళ్ల క్రితం చేసిన వెంచర్‌లో వదిలేసిన పార్కు స్థలాన్ని వెంచర్ యజమానే ప్లాట్లుగా మార్చి విక్రయించాడు. వెంచర్‌కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని సైతం కబ్జాచేసి ప్లాట్లుగా మార్చారు.
- సురంగల్, శ్రీరాంనగర్ రెవెన్యూల్లో ఏర్పాటు చేసిన ఓ వెంచర్‌లో రెండెకరాల పార్కు స్థలాన్ని ఇటీవల వెంచర్ యజమాని తన పేరుతో కొత్త పాసుపుస్తకాలు వచ్చాయని ఇతరులకు విక్రయించాడు.
- మొయినాబాద్‌లోని ఓ పాత వెంచర్‌లో వదిలిన 30 గుంటల పార్కు స్థలంలో కొంత కాలం క్రితం పంచాయతీ చదును చేసి మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వారు. పార్కు చుట్టుపక్కల ఉన్న ప్లాట్లను ఓ నాయకుడు కొనుగోలు చేసి పార్కును సైతం కబ్జా చేశాడు.
- హిమాయత్‌నగర్ రెవెన్యూలోని పాత వెంచర్‌లో గతంలో గార్డెన్‌గా చూపిన స్థలాన్ని ఓ అధికార పార్టీ నాయకుడు తక్కువ ధరకు కొనుగోలు చేశాడు.

చర్యలు తీసుకుంటాం

మొయినాబాద్ మండలం 111 జీవో పరిధిలో ఉండటంతో ఇక్కడ వెంచర్లు చేయడానికి అనుమతి లేదు. గతంలో చేసిన వెంచర్లలో కొన్ని పార్కు స్థలాలు ఉన్నాయని మా దృష్టికి వచ్చింది. ఎవరైనా వాటిని విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్వరరెడ్డి, ఎంపీఓ, మొయినాబాద్

సైన్స్ ఫలాలను భావితరాలకు అందించాలి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మీర్‌పేట: శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, సైన్స్ ఫలాలను భావి తరాలకు అందించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు అన్నారు. మీర్‌పేట గాయత్రీనగర్‌లోని సమతా నాలెడ్జ్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన వేదిక జిల్లా ప్లీనరీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వాలు వచ్చే తరాన్ని అజ్ఞానంలోకి, మతాంధకారంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. డార్విన్ జీవపరిణామ క్రమ సిద్ధాంతాన్ని కేంద్రం సిలబస్ నుంచి తొలగించి విద్యార్థులను అజ్ఞానంలోకి నెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నేటితరం విద్యార్థులకు బాల్యం నుంచే సైన్స్‌ను దూరం చేసి మూఢనమ్మకాలపై విశ్వాసం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వేదిక రాష్ట్ర నాయకుడు వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, నాయకులు కురుమయ్య, రాములయ్య, కృష్ణయ్య, కిషోర్, రజాక్, టీవీజీకే రాజు, ప్రకాశ్, కల్పన, హరిత పాల్గొన్నారు.

ఔటర్ లీజు వెనుక కుంభకోణం

బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (158 కిలోమీటర్లు)పై టోల్ వసూలుకు 30 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ప్రైవేట్ కంపెనీకి లీజుకు ఇవ్వడం అన్యాయం, అక్రమం, చట్ట విరుద్ధమని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి అన్నారు. ఈ లీజు వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం లీజు మొత్తం రూ.7,380 కోట్లు ఒకేసారి వసూలు చేసుకుని తమ ఖాతాలో జమ చేసుకోవాలని ప్రయత్నించడం దుర్మార్గమని విమర్శించారు. ఎప్పటికప్పుడు లీజు ధరలను సవరించడం వల్ల ఎక్కువ మొత్తంలో వసూలు చేసుకునే అవకాశం ఉన్నా .. ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. వసూలు చేసిన మొత్తాన్ని రింగ్ రోడ్డు అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలని, సర్వీసు రోడ్లపై కూడా బ్రిడ్జిలు నిర్మించాలని, శంషాబాద్, రాజేంద్రనగర్, ఐడీఏ బొల్లారం, పటాన్‌చెరు, శంబీపూర్, కొల్లూరు, గౌడవెల్లిలో అర్ధంతరంగా ఆగిపోయిన సర్వీసు రోడ్లను పూర్తి చేయాలని, దుండిగల్, పటాన్‌చెరు, శంషాబాద్ జంక్షన్లలో రింగురోడ్డు పరిధిలో ఉన్న స్థలాలను స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

‘పాలమూరు’ను పూర్తి చేయిస్తాం



ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

- ప్రభుత్వం మెడలు వంచుతాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

కొందుర్గు: ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టాక ఆ ఊసే ఎత్తడం లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి విమర్శించారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు గుర్తించిన స్థలాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మెడలు వంచి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయిస్తామని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, పార్టీ మండలాధ్యక్షులు రాజు, కృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వీరేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, దీక్షిత్, దర్శన్, పెంటయ్య, రవి, భాస్కర్ పాల్గొన్నారు.

ఇల్లే కదా.. పైకెత్తుదాం!

- హైడ్రాలిక్ జాకీల సాయంతో..
- తాండూరులో కొనసాగుతున్న లిఫ్టింగ్ పనులు
- ఫీట్ మేర లేచిన ఇల్లు

తాండూరు: జాకీల సాయంతో ఇళ్లను పైకి లేపవచ్చని.. చక్రాలు ఏర్పాటు చేసి మరో చోటకు తరలించవచ్చని వినడం, టీవీలు, పేపర్లలో చూడటం తప్ప. తాండూరు ప్రజలెవరూ ప్రత్యక్షంగా చూడలేదు. మండల పరిధిలో ఓ ఇంటిని జాకీలు పెట్టి పైకి ఎత్తుతున్న సంఘటనను నేరుగా వీక్షించి ఆశ్చర్యపోతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. తాండూరు మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి ఐదేళ్ల క్రితం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు గ్రీన్ సిటీలో ఇల్లు నిర్మించుకున్నాడు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి నూతన గృహంలోకి అడుగుపెట్టిన ఆయన కొన్నాళ్ల పాటు సంతోషంగా ఉన్నాడు. గత మూడు సీజన్లలో కురిసిన భారీ వర్షాలతో అసలు విషయం తేటతెల్లమైంది. మొదట్లో బాగానే అని పించిన ఇల్లు.. ఆ తర్వాత లోతులో పడినట్లు కనిపించింది. వర్షం పడితే చాలు వరద నీరంతా మోకాళ్లలోతు మేర ఇంట్లోకి వచ్చి చేరుతోంది. కష్టపడి నిర్మించుకున్న కలల సౌధం ఇలా అయ్యిందే.. అని సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తుండేవాడు. ఇంటిని కూల్చేద్దామంటే.. లక్షలు ఖర్చు పెట్టి కట్టలేని పరిస్థితి. ఇలాగే వదిలేద్దామంటే ఇంట్లో ఉండలేని దుస్థితి. ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్న రవీందర్‌రెడ్డి తన సమస్యను స్నేహితుడైన మహిపాల్‌రెడ్డికి చెప్పుకొన్నాడు. ఇంటికి ఎలాంటి సమస్య ఎదురవకుండా..పైకి లేపే విధానం అందుబాటులోకి వచ్చిందని చెప్పడంతో..వివరాలు తెలుసుకునే పనిలో పడ్డాడు. పట్టణానికి చెందిన సివిల్ ఇంజినీర్ సోహెబ్ హైదరాబాద్‌లోని జూబ్లీ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పని చేస్తూ.. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లను జాకీల సాయంతో పైకి లేపుతున్నట్లు తెలుసుకున్నాడు. వెంటనే సోహెబ్‌ను కలిసి, తన సమస్యను వివరించాడు. ఇంటిని పైకి ఎత్తేందుకు రూ.4 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో తన బృందంతో రంగంలోకి దిగిన సోహెబ్ ఇల్లు లిఫ్టింగ్ పనులను ప్రారంభించాడు. 260 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటిని ఎత్తేందుకు మొత్తం 130 హైడ్రాలిక్ జాకీలు వినియోగించనున్నట్లు సోహెబ్ తెలిపారు. 18 మంది కార్మికులతో రెండు రోజులుగా పనులు కొనసాగుతున్నాయి. భవనానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా మెట్లతో పాటు ఇల్లు మొత్తాన్ని పైకి లేపడం ప్రారంభించారు. రెండు రోజుల్లో ఇల్లు ఫీట్ ఎత్తు లేచింది. భవనానికి ఎక్కడా చిన్నపాటి సమస్య కూడా ఎదురు కాలేదు.



గ్రీన్‌సిటీ కాలనీలో జాకీలతో ఇంటిని పైకి లేపుతూ..



అడుగు భాగాన అమర్చిన హైడ్రాలిక్ జాకీలు

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ : 0891 - 2957045 ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

సెక్యూర్డ్ అస్సెట్లు/స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఈ-వేలం ప్రకటన

(ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూలులోని రూల్ 52(2) ప్రకారం)

ఒ.ఎ.నెం.785/2016 లోగల ఆర్.పి.నెం.380/2018

1) ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా మరియు శ్రీ డి.బాల నాగేశ్వరరావు & ఇతరుల మధ్యగల ఒ.ఎ.నెం.785/2016 లో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్ 1993కు బకాయిపున్న బకాయిల రికవరీ నిమిత్తం 19(22) విభాగం క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఎ.పి. వారిచే జారీ చేయబడిన 17-01-2018 తేది నాటి రికవరీ సర్టిఫికెటును అమలు నిమిత్తం దీనిని దిగువ సంతకందారుకు పంపడమైనది.

2) రికవరీ సర్టిఫికెట్ ద్వారా కవర్ చేయబడిన రూ.4,08,10,464/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనిమిది లక్షల పది వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే), వడ్డీ, ఖర్చులు మొ॥ వాటితో కలిపి దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల నుండి రికవరీ నిమిత్తం ఆర్.పి.నెం.380/2018 లోని ఉత్తర్వులను అమలుజేయుటకు దిగువ సంతకందారు నిర్ణయించడమైనది. (సిడి-1) శ్రీ డి. బాల నాగేశ్వరరావు, తండ్రి : డి.వెంకటేశ్వరరావు, రైల్వే స్టేషన్ దగ్గర, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-2) శ్రీ డి.సన్నిధి రామ సత్యనారాయణమూర్తి, తండ్రి: ఎస్.త్రిమూర్తులు, డి.నెం. 3-7, ఆకివీడు గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-3) శ్రీ వేములపల్లి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: వి.వెంకటరావు, డి.నెం.17-104, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-4) శ్రీ పేర్ల శ్రీనివాసరావు, తండ్రి: పి.నాగభూషణం, డి.నెం.20-40, వివేకానందా కాలని, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-5) శ్రీ పూసపాటి రాధాకృష్ణంరాజు, తండ్రి: పి. నాగరాజు, డి.నెం.1-81, మెయిన్ రోడ్డు, వీరవాసరం గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, (సిడి-6) శ్రీ ఫూటుకూరి సురేష్ రాజు, తండ్రి: వి.రామరాజు, డి.నెం.3-80, మెయిన్ రోడ్డు, కలువపూడి గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, (సిడి-7) శ్రీ నేరెళ్ళ వెంకట రామ మోహనరావు, తండ్రి: రాములు, డి.నెం.17-74, రైల్వే స్టేషన్ దగ్గర, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-8) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత, భర్త: ఎన్‌విఆర్ మోహనరావు, డి.నెం.17-74, రైల్వే స్టేషన్ దగ్గర, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235,

3) ది.31-12-2022 నాటికి రూ.11,48,78,062/- (ది.31-12-2022 నాటికి వడ్డీ లెక్కింపబడింది) మరియు తదనంతర వడ్డీ మరియు ఖర్చులు, వేలం అమ్మకం క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌లో ఉత్పన్నమైన ఖర్చులు చెల్లించవలసి వుంది.

4) రికవరీ సర్టిఫికెట్ పరిశీలించిన మీదట దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల యొక్క షెడ్యూలు ఆస్తులను సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-ఆక్షన్ అమ్మకం పద్ధతిలో విక్రయించేందుకు దిగువ సంతకందారు ఆదేశించడమైనది. వేలం తేది, సమయం దిగువ ఇవ్వబడినది. వేలం తేది, బిడ్ ఫారంను సమర్పించడానికి చివరి తేది, రిజర్వుధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి ఐటమ్/ ఆస్తి వివరాలు ఈక్రింద తెలియజేయడమైనది.

వేలము తేది : ది.03-06-2023, బిడ్ కొరకు చివరి తేది : 01-06-2023 (సా॥ 4-00 గం॥లకు)

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వుధర	ధరావత్తు	బిడ్ పెంపు మొత్తం	వేలం జరుగు సమయం*
షెడ్యూలు - బి	ఎ.2.00 గుంటల వ్యవసాయ బీడుభూమి	₹ 3,20,00,000/-	₹ 32,00,000/-	₹ 1,00,000/-	ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 12.00 గం॥ వరకు
షెడ్యూలు - సి	ఎ.2.00 గుంటల వ్యవసాయ బీడుభూమి	₹ 3,20,00,000/-	₹ 32,00,000/-	₹ 1,00,000/-	
షెడ్యూలు - డి	ఎ.2.00 గుంటల వ్యవసాయ బీడుభూమి	₹ 3,20,00,000/-	₹ 32,00,000/-	₹ 1,00,000/-	

*వేలం ముగిసేలోగా బిడ్ జరిగితే, ప్రతిదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్ అనగా ఒక్కొక్కదానికి 5 నిమిషాల చొప్పున ఈ-వేలం ముగింపు సమయం పొడిగించబడును.

5) సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-ఆక్షన్‌లో అమ్మకం నిమిత్తం పాల్గొనవచ్చినదిగా ప్రజలను కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు : మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ, నెం.9948182222, ఇ మెయిల్ ఐడి : andhra@c1india.com.

6) ఈ-ఆక్షన్ యొక్క వివరాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com చూడవచ్చినదిగా ఆసక్తిగల అభ్యర్థులు/ బిడ్డర్‌లను కోరడమైనది. అమ్మకం లావాదేవీల్లో ఈ-ఆక్షన్‌లో పాల్గొనే నిమిత్తం మరియు తమ బిడ్ ఫారాల సమర్పణ కొరకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, హెల్ప్, విధానం, ఈ-ఆక్షన్ గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలెను.

7) వేలములో పాల్గొనే ఉద్దేశ్యము గల అభ్యర్థులు ధరావత్తు సొమ్మును ఆర్‌టిజియస్/నెఫ్ట్/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కలెక్షన్ అకౌంట్ నెం.0943491501002‌6, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, రాజమండ్రి, ఐయఫ్‌యస్‌సి కోడ్ : IBKL0000094 మరియు బిడ్ ఫామ్ను ఆన్‌లైన్‌లో సమర్పించుటకు చివరి తేదీని పైన పేర్కొన్న పట్టికలో వివరించిన విధంగా ధరావత్తు జమచేసిన ప్రూఫ్, పాన్ కార్డ్, చిరునామా మరియు ఐడి ప్రూఫ్‌ను పైన తెలిపిన పట్టికలో తెలిపిన చివరితేదిలోగా మరియు బిడ్ ఫామ్ యొక్క హార్డ్ కాపీని పూర్తిగా వివరములతో నింపి పైన తెలిపిన డాక్యుమెంట్లను స్వీయనిర్ధారణ సంతకంతో రిజిస్టర్ పోస్ట్‌ద్వారాగాని/ స్పీడ్ పోస్ట్ ద్వారాగాని/ కొరియర్ ద్వారా గాని దిగువ సంతకందారుకు ది.02-06-2023న సాయంత్రం 4.00 గం॥లలోపు దిగువ సంతకందారుకు చేరవలెను. ఏవిధమైన తపాలాశాఖవారి ఆలస్యములతో మాకు సంబంధం లేదు.

8) ఆసక్తిగలవారు వేలం అమ్మకానికి వుంచబడిన ఆస్తి యొక్క టైటిల్ గురించి విచారణలు, షెడ్యూలు ఆస్తుల యొక్క తనిఖీ, టైటిల్ డీడ్‌ల యొక్క కాపీలు మరియు ఐబీవలి ప్రతిబంధక సర్టిఫికెట్‌ల కొరకు శ్రీ కె.వి కృష్ణయ్య, డిజియమ్ & బ్రాంచ్ హెడ్, మొబైల్ నెం. 9703200556, ల్యాండ్‌లైన్ నెం.0883-2433335 ఈ మెయిల్ ఐడి : rb094@idbi.co.in ద్వారా సంప్రదించవచ్చిందిగా కోరడమైనది. ఈ దిగువ సంతకందారు అమ్మకం ధృవీకరించిన సఫలీకృత బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచి హెడ్ ఆస్తికి సంబంధించిన టైటిల్‌డీడ్ డాక్యుమెంట్లను (క్రింద పేర్కొన్న వరుస నెం.లు 8ఎ, 8బి, 8సి, & 8డి, వద్ద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి) అందజేస్తారు.

8ఎ) వేలం కోసం ఉంచిన ఆస్తులు 2018 ఎఫ్ఐఆర్ నెం.ఆర్‌సి 02(ఎ) ప్రకారం, సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం దర్యాప్తులో ఉన్నాయని మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం, విచారణలో ఉన్నాయని ఆసక్తి ఉన్న బిడ్డర్లు గమనించవలసిందిగా కోరడమైనది.

8బి) సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం 26-04-2018 & 06-07-2021 నాటి లేఖ ప్రకారం సిబిఐ నుండి నిర్దిష్ట అనుమతి లేకుండా ఒరిజినల్ టైటిల్ డీడ్‌లను విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు. అయితే, వేలంలో విజయవంతమైన కొనుగోలుదారు పేరు మీద ఎస్.ఆర్.ఓలో సేల్ సర్టిఫికెటును నమోదు చేయడానికి సమ్మతి తెలిపియున్నారు.

8సి) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం 08-06-2018 నాటి లేఖ ప్రకారం తనఖా పెట్టబడిన/ తాకట్టు పెట్టిన ఆస్తుల యొక్క ఒరిజినల్ ఆస్తి పత్రాలను బ్యాంకు సంరక్షణలో ఉంచాలని మరియు వారి సమ్మతి లేకుండా విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు.

8డి) 2018 ఎఫ్ఐఆర్ నెం.ఆర్‌సి 02(ఎ)లో సంబంధిత విచారణకు సంబంధించి ఒరిజినల్ టైటిల్ డీడ్‌లు సిబిఐ వద్ద ఉన్నాయి.

ఆస్తి యొక్క వివరములు

షెడ్యూలు బి,సి,డి యొక్క తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు మీలో ప్రతివాదులైన 4,5,6 అభ్యర్థులు ది.28-10-2010 నాడు బ్యాంకుకు న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన ఉమ్మడి సెక్యూరిటీ 5 కెసిసి లోన్‌లకు సంబంధించిన ఆస్తి.

షెడ్యూలు బి : రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవిన్యూ మండలం, బాచారం గ్రామము మరియు గ్రామపంచాయతీలో వ్యవసాయ బీడు భూమి, సర్వే నెం.90 నందు 4వ ప్రతివాది అయిన పేర్ల శ్రీనివాసరావు, తండ్రి : పి.నాగభూషణం తనఖావుంచబడిన ఒరిజినల్ టైటిల్ డీడ్స్ అనగా రిజిస్టర్డ్ విక్రయదస్తావేజులు ఉమ్మడి సెక్యూరిటీ, వర్తించు వడ్డీ మరియు తదుపరి జమకూడు చార్జీలు కెసిసి లోన్ ప్రకారం వర్తించు 5 గ్రూపు కెసిసి లోన్ సౌకర్యములు అనగా 1) యస్. రామ సత్యనారాయణమూర్తి - రూ.200 లక్షలు, 2) డి. బాల నాగేశ్వరరావు - రూ.200 లక్షలు, 3) వి.వి.వి. సత్యనారాయణ - రూ.200 లక్షలు, 4) పి. రాధాకృష్ణం రాజు - రూ.200 లక్షలు, 5) పెర్ల శ్రీనివాసరావు - రూ.200 లక్షలు, మొత్తం 5 కెసిసి లోన్ అకౌంట్స్ అమౌంట్ రూ.1000 లక్షలలో రూ.200 లక్షలు మంజూరుచేసిన 1వ ప్రతివాది అయిన డి. బాల నాగేశ్వరరావు, తండ్రి : డి. వెంకటేశ్వరరావుకు చెందిన ఎ.2-00 గుంటల విస్తీర్ణముగల వ్యవసాయ బీడు భూమికి సంబంధించిన యావదాస్తి. ఉత్తరం : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం : సర్వే నెం.93 లోని భూమి భాగము, తూర్పు : సర్వే నెం.90 లోని భూమి భాగము, పడమర : సర్వే నెం.91 లోని భూమి భాగము. షెడ్యూలు ఆస్తి రంగారెడ్డి జిల్లా, తూర్పు రంగారెడ్డి సబ్‌రిజిస్ట్రార్స్ ఆఫీస్‌లో ది.2-8-2010 నాటి రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.4709/2010 ప్రకారము షెడ్యూలు ఆస్తి 4వ ప్రతివాది అయిన పేర్ల శ్రీనివాసరావు, తండ్రి : పి.నాగభూషణంకు చెందినది.

షెడ్యూలు సి : రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవిన్యూ మండలం, బాచారం గ్రామము మరియు గ్రామపంచాయతీలో వ్యవసాయ బీడు భూమి, సర్వే నెం.84 నందు 5వ ప్రతివాది అయిన పూసపాటి రాధాకృష్ణం రాజు, తండ్రి : పి.నాగరాజు తనఖావుంచబడిన ఒరిజినల్ టైటిల్ డీడ్స్ అనగా రిజిస్టర్డ్ విక్రయదస్తావేజులు ఉమ్మడి సెక్యూరిటీ, వర్తించు వడ్డీ మరియు తదుపరి జమకూడు చార్జీలు కెసిసి లోన్ ప్రకారం వర్తించు 5 గ్రూపు కెసిసి లోన్ సౌకర్యములు అనగా 1) యస్. రామ సత్యనారాయణమూర్తి - రూ.200 లక్షలు, 2) డి. బాల నాగేశ్వరరావు - రూ.200 లక్షలు, 3) వి.వి.వి. సత్యనారాయణ - రూ.200 లక్షలు, 4) పి. రాధాకృష్ణం రాజు - రూ.200 లక్షలు, 5) పెర్ల శ్రీనివాసరావు - రూ.200 లక్షలు, మొత్తం 5 కెసిసి లోన్ అకౌంట్స్ అమౌంట్ రూ.1000 లక్షలలో రూ.200 లక్షలు మంజూరుచేసిన 1వ ప్రతివాది అయిన డి. బాల నాగేశ్వరరావు, తండ్రి : డి. వెంకటేశ్వరరావుకు చెందిన ఎ.2-00 గుంటల విస్తీర్ణముగల వ్యవసాయ బీడు భూమికి సంబంధించిన యావదాస్తి. ఉత్తరం : సర్వే నెం.81 లోని భూమి, దక్షిణం : సర్వే నెం.85 లోని భూమి, తూర్పు : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర : సర్వే నెం.83 లోని భూమి. షెడ్యూలు ఆస్తి రంగారెడ్డి జిల్లా, తూర్పు రంగారెడ్డి సబ్‌రిజిస్ట్రార్స్ ఆఫీస్‌లో ది.2-8-2010 నాటి రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.4715/2010 ప్రకారము షెడ్యూలు ఆస్తి 5వ ప్రతివాది అయిన పూసపాటి రాధాకృష్ణం రాజు, తండ్రి : పి.నాగరాజుకు చెందినది.

షెడ్యూలు డి : రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవిన్యూ మండలం, బాచారం గ్రామము మరియు గ్రామపంచాయతీలో వ్యవసాయ బీడు భూమి, సర్వే నెం.84 నందు 6వ ప్రతివాది అయిన ఉటుకూరి సురేష్ రాజు, తండ్రి : వి. రామరాజు తనఖావుంచబడిన ఒరిజినల్ టైటిల్ డీడ్స్ అనగా రిజిస్టర్డ్ విక్రయదస్తావేజులు ఉమ్మడి సెక్యూరిటీ, వర్తించు వడ్డీ మరియు తదుపరి జమకూడు చార్జీలు కెసిసి లోన్ ప్రకారం వర్తించు 5 గ్రూపు కెసిసి లోన్ సౌకర్యములు అనగా 1) యస్. రామ సత్యనారాయణమూర్తి - రూ.200 లక్షలు, 2) డి. బాల నాగేశ్వరరావు - రూ.200 లక్షలు, 3) వి.వి.వి. సత్యనారాయణ - రూ.200 లక్షలు, 4) పి. రాధాకృష్ణం రాజు - రూ.200 లక్షలు, 5) పెర్ల శ్రీనివాసరావు - రూ.200 లక్షలు, మొత్తం 5 కెసిసి లోన్ అకౌంట్స్ అమౌంట్ రూ.1000 లక్షలలో రూ.200 లక్షలు మంజూరుచేసిన 1వ ప్రతివాది అయిన డి. బాల నాగేశ్వరరావు, తండ్రి : డి. వెంకటేశ్వరరావుకు చెందిన ఎ.2-00 గుంటల విస్తీర్ణముగల వ్యవసాయ బీడు భూమికి సంబంధించిన యావదాస్తి. ఉత్తరం : సర్వే నెం.84 లోని భూమి భాగము, దక్షిణం : సర్వే నెం.85 లోని భూమి, తూర్పు : గౌరెల్లి గ్రామము రోడ్డుకు వెళ్ళు 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర : సర్వే నెం.83 లోని భూమి. షెడ్యూలు ఆస్తి రంగారెడ్డి జిల్లా, తూర్పు రంగారెడ్డి సబ్‌రిజిస్ట్రార్స్ ఆఫీస్‌లో ది.2-8-2010 నాటి రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.4720/2010 ప్రకారము షెడ్యూలు ఆస్తి 6వ ప్రతివాది అయిన ఉటుకూరి సురేష్ రాజు, తండ్రి : వి. రామరాజుకు చెందినది.

(ఈ ప్రకటన వివరములు ది.13-04-2023 తేదీన నా స్వహస్తాలతో మరియు సీల్‌తో విశాఖపట్నం ట్రిబ్యునల్‌వారి సమక్షములో ధృవీకరించబడినవి)

సం/- జి.ఎన్.యస్.వి.యస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-2
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

పౌష్టికాహారంపై అవగాహన

- విస్తృతంగా ప్రచారం చేయాలి
- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జయలక్ష్మి

షాద్‌నగర్: పౌష్టికాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డీఈఓ, ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ.. పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. పౌష్టిక విలువతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదనే విషయాన్ని వివరించి ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఏఎన్ఎంలు గ్రామాల్లో విస్తృతంగా తిరుగుతూ గర్భిణులను గుర్తించి వారి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. గర్భిణులు రక్తహీనతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యసిబ్బందిపై ఉందన్నారు. బీపీ, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారికి కావాల్సిన మందులను అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి చేయించుకోవడం ద్వారా కలిగే లాభాలు, ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్, టీకాలను ఇప్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, వైద్యాధికారులు, హెల్త్ సూపర్ వైజర్లు, డీఈఓలు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠాపై దాడి

- పోలీసుల అదుపులో ఒకరు
- మరో నలుగురు పరారీ

మొయినాబాద్: బుకీల ద్వారా ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి ఒకరిని పట్టుకున్నారు. మరో నలుగురు పరారయ్యారు. ఈ సంఘటన మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి హిమాయత్‌నగర్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన పెండ్యాల సాయికుమార్‌రెడ్డి, నందకిషోర్ పంకజ్ బుకీల ద్వారా ఆన్‌లైన్‌లో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. వీరితోపాటు హిమాయత్‌నగర్‌కు చెందిన తూర్పు వెంకట్‌రెడ్డి, పల్లపు రమేశ్, కాశీంబౌలికి చెందిన యాలాల శరత్‌రెడ్డి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు బెట్టింగ్ స్థావరంపై దాడి చేశారు. దాడిలో నందకిషోర్ పంకజ్ పరార్ కాగా సాయికుమార్‌రెడ్డి పోలీసులకు చిక్కాడు. అతని వద్ద రూ.27,100 నగదుతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.1,71,611, కెనరా బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.1,08,129 సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రైతులకు డ్రమ్ములు, ట్రేలు పంపిణీ

షాబాద్: షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ద్వారా రైతులకు డ్రమ్ములు, కూరగాయల ట్రేలు పంపిణీ చేసినట్లు భారతీయ నూనె గింజల పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ముద్దెంగూడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ, వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మిట్ట కంకల్ గ్రామ రైతులకు డ్రమ్ములు, ట్రేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతులకు నూనె గింజల సాగు వివరాలు, ఆదాయం పెంపు వంటి విషయాలు వివరించారు. కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, సుగుణమాల రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు లింగం, సర్పంచ్ జయమ్మ, డైరెక్టర్లు రైతులు తదితరులున్నారు.



ముద్దెంగూడలో రైతులకు డ్రమ్ములు, ట్రేలు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

హత్యాయత్నం కేసులో నలుగురికి పదేళ్ల జైలు

షాద్‌నగర్‌రూరల్ : హత్యాయత్నం కేసులో నిందితులకు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ షాద్‌నగర్ అదనపు సెషన్ కోర్టు జడ్జి తీర్పు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి పట్టణ సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాలిలాఉన్నాయి. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కంసాన్‌పల్లికి చెందిన ఎర్రం సాయి డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భూ వివాదాల నేపథ్యంలో 2019లో ఎర్రం సాయిని హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఎర్రం గోపాల్ స్వామి, గద్వాల జిల్లా గోర్లఖానాదొడ్డికి చెందిన ఈశ్వర్, మహేశ్వరం మండలం సిరిగిపూర్ గ్రామానికి చెందిన గండి కోట రామస్వామి, ఆంజనేయులు ఇనుప రాడ్‌లతో తలపై బాది హత్యాయత్నం చేశారు. ఈ విషయమై అప్పట్లో షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం.. నలుగురు నిందితులకు పదేళ్ల జైలు శిక్షతో పాటుగా ఒక్కొక్కరికి రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సీఐ తెలిపారు.

పాలీహౌస్ రైతులను ఆదుకోండి

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల: గాలివాన బీభత్సానికి నష్టపోయిన పాలీహౌస్ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని చనువెళ్లి, అల్లవాడ, పామెన గ్రామాల్లో భారీ వడగళ్ల వాన, ఈదరగాలులకు పాలీహౌస్‌లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శుక్రవారం నాయకులు కంజర్ల ప్రకాశ్‌తో కలిసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతుల వివరాలను సేకరించారు. కలెక్టర్‌తో మాట్లాడి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకుంటామని గొప్పలు చెప్పడమే కాని క్షేత్ర స్థాయిలో అందిన పరిహారం ఏమీ లేదన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్న రైతులను ఆపదలో ఆదుకోవాల్సింది పోయి సర్కార్ పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, జిల్లా కార్యదర్శి జి. వెంకట్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చనువెళ్లిలో దెబ్బతిన్న పాలీహౌస్‌ను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ : 0891 - 2957045 ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

సెక్యూర్డ్ అస్సెట్లు/స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఈ-వేలం ప్రకటన

(ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూలులోని రూల్ 52(2) ప్రకారం)

ఒ.ఎ.నెం.82/2016 లోగల ఆర్.పి.నెం.74/2018

1) ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, దానవాయిపేట బ్రాంచ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా మరియు శ్రీ గందు అప్పారావు & ఇతరుల మధ్యగల ఒ.ఎ.నెం.82/2016 లో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్ 1993కు బకాయిపున్న బకాయిల రికవరీ నిమిత్తం 19(22) విభాగం క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఎ.పి. వారిచే జారీ చేయబడిన 17-01-2018 తేది నాటి రికవరీ సర్టిఫికెటును అమలు నిమిత్తం దీనిని దిగువ సంతకందారుకు పంపడమైనది.

2) రికవరీ సర్టిఫికెట్ ద్వారా కవర్ చేయబడిన రూ.84,54,082/- (అక్షరాల ఎనభై నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఎనభై రెండు రూపాయలు మాత్రమే), వడ్డీ, ఖర్చులు మొ॥ వాటితో కలిపి దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల నుండి రికవరీ నిమిత్తం ఆర్.పి.నెం.74/2018 లోని ఉత్తర్వులను అమలుజేయుటకు దిగువ సంతకందారు నిర్ణయించడమైనది. (సిడి-1) శ్రీ గందు అప్పారావు, తండ్రి : సత్యనారాయణమూర్తి, పసలపూడి గ్రామం, మామిడికుదురు మండలం, తూర్పు గోదావరి జిల్లా, (సిడి-2) శ్రీ ఎస్. సంజీవ్ గాంధీ, తండ్రి: ఎస్.సుబ్బారావు, డి.నెం. 1-35/1, అర్తమూరు గ్రామం, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, (సిడి-3) శ్రీ వేగేశ్న రఘువర్మ రాజు, తండ్రి: వి.జగపతిబాబు, డి.నెం. 1-154, బొడ్డిపట్ల గ్రామం, కైకలూరు మండలం, కృష్ణా జిల్లా, (సిడి-4) శ్రీ నేరెళ్ళ వెంకటరామ మోహన్‌రావు, తండ్రి: ఎన్.రాములు, డి.నెం. 17-74(3), చినుకూరి వీధి, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా.

3) ది.31-01-2023 నాటికి రూ.2,37,26,554/- (ది.31-01-2023 నాటికి వడ్డీ లెక్కింపబడింది) మరియు తదనంతర వడ్డీ మరియు ఖర్చులు, వేలం అమ్మకం క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌లో ఉత్పన్నమైన ఖర్చులు చెల్లించవలసి వుంది.

4) రికవరీ సర్టిఫికెట్ పరిశీలించినమీదట దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల యొక్క షెడ్యూలు ఆస్తులను సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-ఆక్షన్ అమ్మకం పద్ధతిలో విక్రయించేందుకు దిగువ సంతకందారు ఆదేశించడమైనది. తేది, సమయం దిగువ ఇవ్వబడినది. వేలం ముగిసేలోగా బిడ్ జరిగితే, ప్రతిదానికి 5 నిమిషాల ఆటో క్లాజ్ ఎక్స్‌టెన్షన్ క్లాజ్ అనగా ఒక్కదానికి 5 నిమిషాల చొప్పున ఇ-వేలం ముగింపు సమయం పొడిగించబడును. వేలం తేది, బిడ్ ఫారంను సమర్పించడానికి చివరి తేది, రిజర్వుధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి ఐటమ్/ ఆస్తి వివరాలు ఈక్రింద తెలియజేయడమైనది.

వేలము తేది : ది.03-06-2023, బిడ్ కొరకు చివరి తేది : 01-06-2023 (సా॥ 4-00 గం॥లకు)

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వుధర	ధరావత్తు	బిడ్ పెంపు మొత్తం	వేలం జరుగు సమయం*
షెడ్యూలు - బి	4840 చ॥గ॥లు లేదా ఎ.1.00 గుంటల వ్యవసాయ భూమి	₹ 1,50,00,000/-	₹ 15,00,000/-	₹ 1,00,000/-	ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 12.00 గం॥ వరకు
షెడ్యూలు - సి	4840 చ॥గ॥లు లేదా ఎ.1.00 గుంటల వ్యవసాయ భూమి	₹ 1,50,00,000/-	₹ 15,00,000/-	₹ 1,00,000/-	

*వేలం ముగిసేలోగా బిడ్ జరిగితే, ప్రతిదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్ అనగా ఒక్కొక్కదానికి 5 నిమిషాల చొప్పున ఈ-వేలం ముగింపు సమయం పొడిగించబడును.

5) సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-ఆక్షన్‌లో అమ్మకం నిమిత్తం పాల్గొనవచ్చినదిగా ప్రజలను కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు : మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ, నెం.9948182222, ఇ మెయిల్ ఐడి : andhra@c1india.com.

6) ఈ-ఆక్షన్ యొక్క వివరాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com చూడవచ్చిందిగా ఆసక్తిగల అభ్యర్థులు/ బిడ్డర్‌లను కోరడమైనది. అమ్మకం లావాదేవీల్లో ఈ-ఆక్షన్‌లో పాల్గొనే నిమిత్తం మరియు తమ బిడ్ ఫారాల సమర్పణ కొరకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, హెల్ప్, విధానం, ఈ-ఆక్షన్ గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలెను.

7) వేలములో పాల్గొనే ఉద్దేశ్యము గల అభ్యర్థులు ధరావత్తు సొమ్మును ఆర్‌టిజియస్/నెఫ్ట్/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కలెక్షన్ అకౌంట్ నెం.0943491501002‌6, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, దానవాయిపేట బ్రాంచ్, రాజమండ్రి, ఐయఫ్‌యస్‌సి కోడ్ : IBKL0000094 మరియు బిడ్ ఫామ్ను ఆన్‌లైన్‌లో సమర్పించుటకు చివరి తేదీని పైన పేర్కొన్న పట్టికలో వివరించిన విధంగా ధరావత్తు జమచేసిన ప్రూఫ్, పాన్ కార్డ్, చిరునామా మరియు ఐడి ప్రూఫ్‌ను పైన తెలిపిన పట్టికలో తెలిపిన చివరితేదిలోగా మరియు బిడ్ ఫామ్ యొక్క హార్డ్ కాపీని పూర్తిగా వివరములతో నింపి పైన తెలిపిన డాక్యుమెంట్లను స్వీయనిర్ధారణ సంతకంతో రిజిస్టర్ పోస్ట్‌ద్వారాగాని/ స్పీడ్ పోస్ట్ ద్వారాగాని/ కొరియర్ ద్వారా గాని దిగువ సంతకందారుకు ది.02-06-2023న సాయంత్రం 4.00 గం॥లలోపు దిగువ సంతకందారుకు చేరవలెను. ఏవిధమైన తపాలాశాఖవారి ఆలస్యములతో మాకు సంబంధం లేదు.

8) ఆసక్తిగలవారు వేలం అమ్మకానికి వుంచబడిన ఆస్తి యొక్క టైటిల్ గురించి విచారణలు, షెడ్యూలు ఆస్తుల యొక్క తనిఖీ, టైటిల్ డీడ్‌ల యొక్క కాపీలు మరియు ఐబీవలి ప్రతిబంధక సర్టిఫికెట్‌ల కొరకు శ్రీ కె.వి కృష్ణయ్య, డిజియమ్ & బ్రాంచ్ హెడ్, మొబైల్ నెం. 9703200556, ల్యాండ్‌లైన్ నెం.0883-2433335, ఈ మెయిల్ ఐడి : rb094@idbi.co.in ద్వారా సంప్రదించవచ్చిందిగా కోరడమైనది. ఈ దిగువ సంతకందారు అమ్మకం ధృవీకరించిన సఫలీకృత బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచి హెడ్ ఆస్తికి సంబంధించిన టైటిల్‌డీడ్ డాక్యుమెంట్లను (క్రింద పేర్కొన్న వరుస నెం.లు 8ఎ, 8బి, 8సి, & 8డి, వద్ద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి) అందజేస్తారు.

8ఎ) వేలం కోసం ఉంచిన ఆస్తులు 2018 ఎఫ్ఐఆర్ నెం.ఆర్‌సి 02(ఎ) ప్రకారం, సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం దర్యాప్తులో ఉన్నాయని మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం, విచారణలో ఉన్నాయని ఆసక్తి ఉన్న బిడ్డర్లు గమనించవలసిందిగా కోరడమైనది.

8బి) సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం 26-04-2018 & 06-07-2021 నాటి లేఖ ప్రకారం సిబిఐ నుండి నిర్దిష్ట అనుమతి లేకుండా ఒరిజినల్ టైటిల్ డీడ్‌లను విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు. అయితే, వేలంలో విజయవంతమైన కొనుగోలుదారు పేరు మీద ఎస్.ఆర్.ఓలో సేల్ సర్టిఫికెటును నమోదు చేయడానికి సమ్మతి తెలిపియున్నారు.

8సి) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం 08-06-2018 నాటి లేఖ ప్రకారం తనఖా పెట్టబడిన/ తాకట్టు పెట్టిన ఆస్తుల యొక్క ఒరిజినల్ ఆస్తి పత్రాలను బ్యాంకు సంరక్షణలో ఉంచాలని మరియు వారి సమ్మతి లేకుండా విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు.

8డి) 2018 ఎఫ్ఐఆర్ నెం.ఆర్‌సి 02(ఎ)లో సంబంధిత విచారణకు సంబంధించి ఒరిజినల్ టైటిల్ డీడ్‌లు సిబిఐ వద్ద ఉన్నాయి.

ఆస్తి యొక్క వివరములు

షెడ్యూలు 'బి'

మహేశ్వరం ఎస్ఆర్ఓలో రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.4598/2010 ప్రకారము షెడ్యూలు ఆస్తి శ్రీ ఎస్.సంజీవ్ గాంధీ కి చెందినది. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం ఎస్ఆర్ఓ. పరిధి, మహేశ్వరం మండలం, తుమ్మలూరు గ్రామ పంచాయతి, తుమ్మలూరు గ్రామం, ఆర్.ఎస్ నెం.368 నందు 4840 చ॥గ॥లు లేదా ఎ.1.00 గుంటలు విస్తీర్ణముగల ఖాళీస్థలము యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం : 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర : జి.విజయపతి యొక్క భూమి, ఉత్తరం : యమ్‌డి. సలీమ్ యొక్క భూమి.

షెడ్యూలు 'సి'

మహేశ్వరం ఎస్ఆర్ఓలో రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.4599/2010 ప్రకారము షెడ్యూలు ఆస్తి శ్రీ వేగేశ్న రఘువర్మ కు చెందినది. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం ఎస్ఆర్ఓ. పరిధి, మహేశ్వరం మండలం, తుమ్మలూరు గ్రామ పంచాయతి, తుమ్మలూరు గ్రామం, ఆర్.ఎస్ నెం.368 నందు 4840 చ॥గ॥లు లేదా ఎ.1.00 గుంటలు విస్తీర్ణముగల ఖాళీస్థలము యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం : 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర : జి.విజయపతి యొక్క భూమి, ఉత్తరం : యమ్‌డి. సలీమ్ యొక్క భూమి.

(ఈ ప్రకటన వివరములు ది.13-04-2023 తేదీన నా స్వహస్తాలతో మరియు సీల్‌తో విశాఖపట్నం ట్రిబ్యునల్‌వారి సమక్షములో ధృవీకరించబడినవి).

సం/- జి.ఎన్.యస్.వి.యస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-2
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.